నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 1 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 1, 2023 | MEDAK | పేజీలు : 8 PAGES



స్వగ్రామం చింతమడకలో ఓటేసి సిరా గుర్తు చూపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

- ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం కేసీఆర్ దంపతులు
- కదిలివచ్చిన గ్రామస్తులు
- ఘన స్వాగతం పలికిన జనం
- ప్రజలకు అభివాదం చేసి తిరిగి హైదరాబాద్ వెళ్లిన ముఖ్యమంత్రి
- ఘన స్వాగతం పలికిన జనం

# మురిసిన చింతమడక

## ముఖ్యమంత్రి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం

**చింతమడక ప్రజలు మురిసిపోయారు. తమ** ఇంటి ముద్దుబిడ్డ, సీఎం కేసీఆర్ గ్రామానికి రావడంతో ఆనందానికి లోనయ్యారు. సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడకలో పండుగ వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన సతీమణి శోభతో కలిసి గురువారం చింతమడకకు వెళ్లిన ఆయన అక్కడి పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. సీఎం రాక విషయం ముందుగానే తెలుసుకున్న గ్రామస్తులు పోలింగ్ కేంద్రానికి భారీగా తరలివచ్చారు. అనంతరం ఓటర్లకు అభివాదం చేసి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీఎంతో చేయి కలిపేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపారు.

*– సిద్దిపేట రూరల్, నవంబర్ 30*

లోపలి పేజీల్లో..







ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, నర్సాపూర్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి, అందోల్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్

# ఓటెత్తారు..

లోపలి పేజీల్లో..

## పోలింగ్‌లో రాష్ట్రంలోనే మెదక్ టాప్

- మెదక్ జిల్లాలో 86.69 శాతం పోలింగ్
- రాష్ట్రంలో అత్యధిక పోలింగ్ జిల్లాలోనే నమోదు
- ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం
- చిన్నచిన్న ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్
- మెదక్ నియోజకవర్గంలో 85.3 శాతం, నర్సాపూర్ నియోజకవర్గంలో 88.04 శాతం నమోదు
- జిల్లాలో మధ్యాహ్నం ఒంటిగంట వరకే 50 శాతం పోలింగ్
- అందరి దృష్టి డిసెంబర్ 3న ఫలితాలపైనే..

**మెదక్‌లో బీఆర్ఎస్ విజయ దుంధుబి ఖాయం: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి**

**జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్** ప్రశాంతంగా ముగిసింది. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం బాక్సుల్లో భద్రంగా ఉంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోటెత్తారు. గ్రామాల్లో ఉదయం నుంచి పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటర్లు బారులు తీరారు. జిల్లాలో 86.69 శాతం ఓటింగ్ నమోదైంది. మెదక్ నియోజకవర్గంలో 85.3 శాతం, నర్సాపూర్ నియోజకవర్గంలో 88.04 శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలో అత్యధికంగా జిల్లాలోనే పోలింగ్ నమోదు కావడం విశేషం. ఓటుహక్కు వినియోగించుకునేందుకు నగరాల్లో ఉండేవాళ్లు పల్లెబాట పట్టారు. ప్రముఖులంతా తమ ఓటు హక్కును క్యూలో నిలబడి వినియోగించుకున్నారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి కోనాపూర్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మెదక్‌లో బీఆర్ఎస్ విజయదుంధుబి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

*– మెదక్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)*



పెద్దశంకరంపేట మండలం కొత్తపేటలో బారులు తీరిన మహిళా ఓటర్లు



జిల్లా కలెక్టర్ రాజర్షి షా




నర్సాపూర్‌లోని జూనియర్ కళాశాలలో క్యూలో నిలబడిన మహిళలు, యువకులు



కుటుంబ సభ్యులతో రామాయంపేట మండలం కోనాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి